క్లుప్తంగా

నేడు తాగునీటి సరఫరా బంద్

విజయనగరం: తాటిపూడి గ్రావిటీ పైప్‌లైన్ లీకేజీలకు మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో 17 నుంచి 47 డివిజన్ల పరిధిలో సోమవారం తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి తాగునీటి సరఫరా పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు కందుల విరాళం..



అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు

భోగాపురం: మండల కేంద్రమైన ఎస్సీ, బీసీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు రూ. 50 వేల విరాళాన్ని ఆదివారం తన నివాసంలో అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు సుభోషణరావు, పడాల భానుప్రకాష్, ఆళ్ల ఉదయబాబు, అంబేడ్కర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాలువ నిర్మాణ పనులు నిలిపివేయాలి



రోడ్డుపై నిలిచిన మురుగునీటిని పరిశీలిస్తున్న స్టేట్ కమిషన్ చైర్‌పర్సన్ విఠల్ ప్రసాద్

భోగాపురం: మండలంలోని ముంజేరు గ్రామ పరిధిలోని సిద్ధార్థనగర్ కాలనీ సమీపంలో అధికారులు చేపట్టిన కాలువ నిర్మాణ పనులను ఆపాలని స్టేట్ ఎస్సీ కమిషన్ చైర్‌పర్సన్ విఠల ప్రసాద్ అన్నారు. సిద్ధార్థనగర్ కాలనీ వాసులు ఫిర్యాదు మేరకు కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించనున్న కాలువ, రోడ్డుపై నిలిచిన మురుగునీటిని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాలువ నిర్మాణం వల్ల దోమలు వృద్ధి చెంది కాలనీవాసులు రోగాల బారిన పడే ప్రమాదముందన్నారు. ఈ వ్యవహారంపై కలెక్టర్, ఆర్డీఓ, డీపీఓ లకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినంత వరకు కాలువ నిర్మాణ పనులను ఆపాలని ఎంపీడీఓ దాసరి బంగారయ్యకు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో సీఐ కె.విజయనాథ్, ఎస్సైలు కృష్ణమూర్తి, సూర్యకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ మాక్ టెస్టు

కొత్తవలస: స్థానిక విజ్ఞాన్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన నవోదయ మాక్ టెస్టుకు మంచి స్పందన లభించింది. జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 267 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని నిర్వాహకులు బగాది రమణ, పైడి ప్రసాద్ తెలిపారు. పరీక్షలో కొత్తవలస మండలానికి చెందిన కె.కుశ్వంత్‌కుమార్ 85 మార్కులతో ప్రథమ స్థానంలో, జోడిమెరకు చెందిన దీపక్ 84 మార్కులతో ద్వితీయ స్థానం, దత్తి గ్రామానికి చెందిన పి.జోహిత్ 83 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు.

రూ.22 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



భూమిపూజ చేస్తున్న ఎంపీపీ, వెంకటనరమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు శిరీష

చీపురుపల్లి: పట్టణంలోని జగన్నాథరాజు కాలనీలో రూ.22 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరమ్మ, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష ఆదివారం భూమి పూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు, ఎంపీ నిధులు రూ.10 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ.2 లక్షలు మంజూరు చేయించినట్లు చెప్పారు. ఈ నిధులతో సీసీ రోడ్డుతో పాటు వీధి కాలువ నిర్మిస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, బెల్లాన వంశీకృష్ణ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, పతివాడ రాజారావు, గిరిడ రాందాసు, సూరు దుర్గారావు, కరణపు ఆది, కె.వెంకటేష్, ఒమ్మి రమేష్, ఎల్.ప్రభాత్ పాల్గొన్నారు.

కిమ్మి-రుషింగి వంతెన పనులను పూర్తి చేయండి

వంగర: కిమ్మి-రుషింగి వంతెన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్‌ముఖర్జీ సూచించారు. అక్కడి నాగావళి నదిపై నిర్మిస్తున్న వంతెనను ఆదివారం పరిశీలించిన ఆయన నిర్మాణం పూర్తి కావచ్చిందని, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, వాసునాయుడు, బొత్స ప్రవీణ్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే భరోసా...

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు
- పల్లెల్లో ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్.. కార్యక్రమం
- ఇంటింటా హారతులు పట్టిన మహిళలు

నెల్లిమర్ల రూరల్:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే భవిష్యత్ తరాలకు భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు, జోగిరాజుపేట, బొప్పడాం గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ, స్థానిక నేతలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి పర్యటించగా.. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. ప్రస్తుత పాలనలో సంతోషంగా ఉన్నామని, పథకాలన్నీ అందుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ, బావితరాలకు భరోసాగా జగనన్న ఉన్నారనే ధైర్యాన్ని కల్పించే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. గత పాలనలో బడుగు, బలహీన వర్గాలు అట్టడుగు స్థాయిలో ఉండేవన్నారు. అటువంటి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పేద, మధ్య తరగతి వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండడంతో ఎక్కడకు వెళ్లినా అపూర్వ స్వాగతం లభిస్తోందన్నారు. సంక్షేమ రాష్ట్రంగా నిలబెట్టేందుకు పాటుపడుతున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. గృహసారథులతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి 15 నిమిషాలు వారితో గడిపి పథకాలు, వలంటీర్ల పనితీరు, తదితర అంశాలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం వారి సమ్మతితో గోడలకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యుడు అంబళ్ల శ్రీరాములనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు సారిక వైకుంఠంనాయుడు, పతివాడ సత్యనారాయణ, సర్పంచ్‌లు బంగారమ్మ, శ్రీదేవి, కిరణ్, ఎంపీటీసీ సభ్యుడు పురుషోత్తం, నేతలు జమ్ము అప్పలనాయుడు, ఆల్తి ఆదినారాయణ, జేసీఎస్ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



పూసపాటిరేగ: కొప్పెర్లలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న పార్టీ నాయకులు అప్పలనాయుడు, లక్ష్మీనారాయణ, తదితరులు



నెల్లిమర్ల రూరల్: బొప్పడాంలో ప్రచార స్టిక్కర్‌ను అతికిస్తున్న ఎంపీపీ అంబళ్ల సుధారాణి, నాయకులు

జగనన్నతోనే సుస్థిర పాలన.. : ఎంపీపీ మహంతి కల్యాణి

పూసపాటిరేగ: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని రెల్లివలసలో మూడోరోజు 'జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి గత టీడీపీ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య తేడా వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి జనరంజక పాలన సాగిస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ కోసం వైఎస్సార్‌సీపీకే మరో అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రతిపక్షాలు ఎన్ని కుతంత్రాలు పన్నినా నమ్మవద్దని సూచించారు. రెల్లివలసలో జరిగిన కార్యక్రమంలో మహంతి శ్రీనివాసరావు.. చల్లవానితోట, ఎరుకొండ, కొప్పెర్లలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, రాఘవనాయుడు, బొల్లు రమేష్.. కొప్పెర్లలో పుప్పాల లక్ష్మీనారాయణ.. పూసపాటిరేగలో మహంతి జనార్దనరావు, మహంతి లక్ష్మణరావు... సీతారాం, కోనాడలో అమర గురువులు, దాడిశెట్టి త్రినాథరావు, దాడిశెట్టి గోవింద, దారపు లక్ష్మణరెడ్డి, బొడ్డు ఎల్లాజీ.. కుమిలిలో గుజ్జు సురేష్‌రెడ్డి, పడాల శ్రీధర్, గాబు సూరప్పన్నరెడ్డి... గోవిందపురంలో డి. సునీత, ఈశ్వరరావు, పట్టెపు శ్రీనివాసరావు, జనపాల అప్పారావు.. వెంపడాంలో పిన్నింటి కుమార్, పిన్నింటి ఎల్లంనాయుడు.. కనిమెట్టలో శాంతాటి శ్రీను.. వెల్దూరులో దారపు అప్పలసూరి, తదితరులు పాల్గొన్నారు.

డెంకాడలో..

మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్ – మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. గుణుపూరుపేటలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బడుకొండ లక్ష్మి, సర్పంచ్ పైల ముత్యాలరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాము నాయుడు, గృహసారథులు, కన్వీనర్లు, తదితరులు ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



పూసపాటిరేగ: రెల్లివలసలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ కల్యాణి, కన్వీనర్ శ్రీనివాసరావు, తదితరులు



డెంకాడ: గుణుపూరుపేటలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసి మేలును వివరిస్తున్న ఎంపీపీ వాసుదేవరావు, తదితరులు

వైఎస్సార్‌సీపీ హయాంలోనే అభివృద్ధి



పూర్తయిన రోడ్డును ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన కోలగట్ల

విజయనగరం: వైఎస్సార్‌సీపీ హయాంలోనే విజయనగరం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. నగర పాలక సంస్థ పరిధి 35, 37 డివిజన్లలో రెడ్డికవీధి, గణేష్ నగర్, బీసీ కాలనీల్లో సుమారు రూ. 25 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవిలతో కలిసి ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, బాల బ్రహ్మరెడ్డి, కుమ్మరిగుంటి శ్రీనివాస్, కార్పొరేటర్లు చందక శ్రీను, కడియాల రామకృష్ణ, తదితరులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి హయాంలోనే అభివృద్ధి జరుగుతోందన్నారు. సీసీ రహదారులు, కాలువలు, తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కొద్ది రోజుల్లోనే పూర్తిచేసి ప్రారంభించడం అరుదైన విషయమన్నారు. ఇంట్లో కూర్చునే రాజులు కంటే పనులు చేసే కోలగట్లే ప్రజలకు అవసరమని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మరలా కోలగట్లనే గెలిపించి, జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తాత్రాజు కృష్ణ, నాయకులు గోవింద్, రాధారాణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల్లో ప్రవేశాలకు దరఖాస్తులాహ్వానం

లక్కవరపుకోట / కొత్తవలస: 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి కస్తుర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) 6వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు అలాగే 7,8,9 తరగతుల్లో మిగులు సీట్లభర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్టు లక్కవరపుకోట, కొత్తవలస కేజీబీవీల ప్రత్యేక అధికారులు బలిరెడ్డి ప్రవీణ, కొట్యాడ విజయలక్ష్మి ఆదివారం వేర్వేరు ప్రకటల్లోతెలిపారు. దరఖాస్తులను ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రోస్టర్ పద్ధతిలో ప్రవేశాలు కల్పిస్తామని, ఎంపికైన విద్యార్థులకు ఫోన్‌ల ద్వారా మెసేజ్ అందజేస్తామని పేర్కొన్నారు.

కొర్లాంలో ముత్యాలమ్మ తీర్థం రేపు

గంట్యాడ: మండలంలోని కొర్లాం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి తీర్థం ఈనెల 11వ తేదీన నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. తీర్థం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నట్టు పేర్కొన్నారు. అలాగే ఆరోజు ఉదయం 8 గంటలకు కబడ్డీ పోటీలు, మధ్యాహ్నం 3 గంటలకు ఎడ్ల పరుగు పందాల పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

లోకానికి వెలుగులు చూపిన రారాజు జీసస్



ర్యాలీ ప్రారంభిస్తున్న డిప్యుటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- ఏసు పునరుత్థాన ర్యాలీని ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం టౌన్: లోకానికి వెలుగులు చూపిన రారాజు జీసస్ అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. ఏసు సిలువ మరణం మానవాళి పాప విమోచనానికి దోహదపడిందని, పాపులను పునీతులను గావించేందుకు క్రీస్తు శిక్ష అనుభవించారన్నారు. ఏసు ప్రేమాలయం నిర్వాహకుడు పాస్టర్ అలజంగి రవికుమార్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం చేపట్టిన ర్యాలీని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా కోలగటల మాట్లాడుతూ, జీసస్ బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమన్నారు. పాస్టర్ అలజంగి రవికుమార్ మాట్లాడుతూ, క్రీస్తు బోధనల ప్రకారం ప్రతిఒక్కరూ శాంతి, సహనం పాటించాలన్నారు. కోట వద్ద ప్రారంభమైన ర్యాలీ పట్టణ పురవీధుల మీదుగా తిరిగి కోటకు చేరుకుంది. క్రైస్తవ సోదరులు ఆలపించిన స్తుతిగీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ చారుదాం, బిషప్ సుదర్శనరావు, అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి స్పందన

విజయనగరం: సాయికృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కణపాక మహంతవీధి శివాలయంలో ఆదివారం ఉదయం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి స్పందన లభించింది. పీజీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని 42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి, డిస్ట్రిక్ట్ – 102 గవర్నర్ కర్రోతు సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాయికృష్ణా వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని, ప్రజలకు ఉపయోగకరమైన ఇటువంటి సేవలు తృప్తితో పాటు గుర్తింపునిస్తాయని తెలిపారు. ప్రజలందరూ ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం సుమారు రెండు వందల మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు.కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్ ఈపు విజయ్‌కుమార్, క్లబ్ పెద్దలు పిన్నింటి సూర్యనారాయణ, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, స్థానిక పెద్దలు రాంబార్కి రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నెలివాడలో మెగా వైద్యశిబిరం



బొండపల్లి: రోగులకు మందులు అందజేస్తున్న వైద్య సిబ్బంది, నాయకులు

బొండపల్లి: మండలంలోని నెలివాడ గ్రామంలో విశాఖపట్నానికి చెందిన అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ తాళ్లపూడి కీర్తి శిబిరాన్ని ప్రారంభించారు. నెలివాడతో పాటు చుట్టు పక్క గ్రామాలకు చెందిన 200 మంది శిబిరానికి హాజరయ్యారు. వీరికి వైద్యులు హరికిశోర్, శేఖర్, లలిత, గణేష్ తదితరులు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పలువురిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. వీరికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా ఆపరేషన్‌లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తాళ్లపూడి అప్పలనాయుడు పాల్గొన్నారు.

ఆంజనేయపురంలో...

చీపురుపల్లి: పట్టణంలోని ఆంజనేయపురంలోని సత్యసాయి కల్యాణ మండపం ఆవరణలో మానవీయత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నానికి చెందిన ఆర్థోపెడిక్ సర్జన్ సీహెచ్.ప్రవీణ్ శిబిరానికి వచ్చిన 173 మందికి బీపీ, సుగర్, బోన్స్ డెన్సిటీ తదితర వైద్య పరీక్షలు చేశారు. మానవీయత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బి.వి.గోవిందరాజులు, వై.నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో నేల సారవంతం

బొబ్బిలి: మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో నవ ధాన్యాల సాగు, తయారీపై ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ పొలంలో ఏదైనా పంటలు వేసే ముందు నవధాన్యాలు సాగు చేసుకుంటే నేల సారవంతమవుతుందని, తద్వారా పంటలు బాగా పండుతాయన్నారు. అనంతరం 11 రకాల విత్తనాలతో కిట్లు తయారు చేసి, పంపిణీ చేశారు. వీటిని ప్రతిఒక్కరూ పొలంలో చల్లి, నేలతల్లి బాగును కోరుకోవాలన్నారు.



నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

అవనాపు సూరిబాబుకు నివాళులు

- సేవా కార్యక్రమాలు చేపట్టిన విక్రమ్, విజయ్

విజయనగరం: వైఎస్సార్‌సీపీ నాయకుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ దివంగత అవనాపు సూరిబాబు వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు ఘన నివాళులర్పించారు. ఆదివారం ఆయన నివాసం వద్ద కుమారుడు అవనాపు విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూరిబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పూల్‌బాగ్‌కాలనీలోని ప్రేమ సమాజంలో వృద్ధులకు, ద్వారకామయి అంధుల పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అవనాపు విజయ్ మాట్లాడుతూ, తండ్రి ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవ చేసేందుకు ముందుంటామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిళ్లా విజయ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ గాడు అప్పారావు, చందక రమణ, రౌతు చంటి, మద్దిల అప్పలనాయుడు, దుక్క లక్ష్మి, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

అవనాపు విక్రమ్ ఆధ్వర్యంలో....



దివంగత అవనాపు సూరిబాబుకు నివాళులర్పిస్తున్న అవనాపు విజయ్, పిళ్లా విజయ్‌కుమార్, తదితరులు

వైఎస్సార్‌సీపీ యూత్‌వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతుల ఆధ్వర్యంలో వారి నివాసంలో సూరిబాబు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కుటుంబసభ్యులు, అవనాపు యువసేన, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని దివంగత నేతకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ, తమ తండ్రి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. జొన్నగుడ్డి రామాలయానికి 50 వేల రూపాయల విరాళం అందజేశామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాళ్ల గౌరీశంకర్, నెల్లిమర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, బొబ్బిలి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ రియాజ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



నగదు సహాయాన్ని అందజేస్తున్న అవనాపు విక్రమ్, డీసీఎంఎస్ చైర్మన్ భావన దంపతులు

జగనన్నతోనే సంక్షేమం..



గడప గడపకు.. కార్యక్రమంలో ప్రజలతో సర్పంచ్ రమాదేవి, తదితరులు

- సర్పంచ్ రమాదేవి
- జొన్నవలసలో గడప గడపకు..కార్యక్రమం

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారని జొన్నవలస గ్రామ సర్పంచ్ కంది రమాదేవి అన్నారు. మండలంలోని జొన్నవలసలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో దాదాపు 98 శాతం నెరవేర్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి సంక్షేమ, అభివృద్ధి పాలనను ప్రజలు గమనిస్తున్నారని, టీడీపీ కల్లబొల్లి మాటలు నమ్మరని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లెంక అప్పారావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కంది గణపతి, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై ఎంపీ ఆరా

రేగిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ ఆరాతీశారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన ఎంపీడీఓ కార్యాలయ ఆధునీకరణ పనులను పరిశీలించారు. పనులు నాణ్యతా ప్రమాణాల మేర చేపట్టాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి, వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అలాగే జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహణ ఎలా జరుగుతుందో అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పలుచోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులు ఎంతమేర పూర్తయ్యాయో అడిగి, వాటి పూర్తికి చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, ఎంపీడీఓ జి.కాశీవిశ్వనాథరావు పాల్గొన్నారు.

హెచ్‌సీ దాతృత్వం

కొమరాడ: పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కె.కృష్ణమూర్తి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండలంలోని సర్వపాడు గ్రామంలో ఇంటిగోడ కూలిపోయి ప్రాణాలు కోల్పోయిన కేంద్రిక శంకరరావు, జీలకర్ర మాణిక్యమ్మ కుటుంబ సభ్యులకు, ఇదే ప్రమాదంలో గాయపడిన మెల్లక రాజు, జీలకర్ర హరికృష్ణ, మండంగి రవిలకు రూ.5వేలు చొప్పున నగదుతో పాటు 78 కిలోల బియ్యం అందజేశారు. సర్పంచ్ హిమరిక గంగాధర్ చేతులమీదుగా ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.